# రేగా కాంతారావు సస్పెండ్ చేయాలి

# బాధితురాలికి న్యాయం చేయాలి

### బీజేపీ ఆధ్వర్యంలో రేగా దిష్టిబొమ్మ దహనం



పాల్వంచ (తెలంగాణ వాణి)

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసు నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో పాల్వంచలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దిష్టిబొమ్మను దగ్ధం చేసి, బాధితురాలికి న్యాయం చేయాలని బీజేపీ నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు రేగా కాంతారావుపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన లైంగిక, ఆర్థిక ఆరోపణల కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేయాల్సిన వ్యక్తి ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం బాధాకరమని విమర్శించారు. రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో ఓ యువతి నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకోవడమే కాకుండా, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు తీవ్రంగా పరిగణించాలని ఆయన అన్నారు. బాధితురాలికి పూర్తి న్యాయం చేయడంతో పాటు తగిన పోలీసు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రేగా కాంతారావును బీఆర్ఎస్ పార్టీ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రభావంతో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరిగితే బీజేపీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీఎం షాలెం రాజును సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకే ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ 38 సంవత్సరాలు సింగరేణి సంస్థలో సుదీర్ఘ సేవలందించిన జీఎం షాలెం రాజు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకే చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, టీబీజీకే సెంట్రల్ కమిటీ నాయకులు గిన్నారపు మహేందర్, ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, గోల్కొండ నవీన్, కిష్టారం పిట్ సెక్రటరీ కె. ఆంజనేయులు, దివ్య, అనుదీప్, ఎన్. శంకర్, దేవ్ సింగ్, కిరణ్ కుమార్, గంధమల్ల దుర్గ, గణపాక, అన్వర్ పాషా, తిరుపతి, విద్యాసాగర్ తదితరులు పాల్గొని జీఎంను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

# కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు పదవీ విరమణ

### 38 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

### రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉద్యోగ సంక్షేమంలో విశేష కృషి



కొత్తగూడెం సింగరేణి (జులై 31)

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా అద్భుత సేవలు అందించిన ఎం. షాలెమ్ రాజు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో సింగరేణి అధికారులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నాయకులు, సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. సింగరేణిలో మైనింగ్ ఇంజనీర్‌గా కెరీర్ ప్రారంభించిన షాలెమ్ రాజు 38 సంవత్సరాలు సంస్థకు సేవలందించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన, గనుల రక్షణ చర్యల అమలు, ఉద్యోగుల సంక్షేమంలో కీలక పాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. ఇల్లందు ఏరియా జీఎంగా విజయవంతంగా పనిచేసిన అనంతరం 2023 జూన్ 19న కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టారు. తన నిర్వహణా సామర్థ్యంతో గనుల్లో రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచడంతో పాటు ఉద్యోగులు, అధికారులతో సమన్వయం పాటిస్తూ ఏరియాను ప్రగతి పథంలో నడిపించారని సహచరులు గుర్తు చేసుకున్నారు. వీడ్కోలు సభలో సింగరేణి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఇల్లందు, కొత్తగూడెం లాంటి కీలక ఏరియాల్లో జీఎంగా సేవలందించి క్లిష్ట పరిస్థితుల్లోనూ గనుల నిర్వహణను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షాలెమ్ రాజు మాట్లాడుతూ సింగరేణి లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో జీఎంగా పదవీ విరమణ చేయడం తన కెరీర్‌లో మరచిపోలేని ఘట్టమన్నారు. తన ప్రయాణంలో సహకరించిన యాజమాన్యానికి, అధికారులకు, రాత్రింబవళ్లు శ్రమించే కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర అధికారులు, ఉద్యోగులు షాలెమ్ రాజు దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ వేడుకలో సింగరేణి వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి వరద ఉధృతి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

### లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం

కొత్తగూడెం (తెలంగాణ వాణి):

గోదావరి నదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శనివారం భద్రాచలం డివిజన్ పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు మండలాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వరద పరిస్థితులను సమీక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి భద్రాచలం లోతట్టు, ముంపు ప్రాంతాలను పరిశీలించారు. సమ్మక్క బ్యారేజ్ నుంచి సుమారు 14.6 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందన్నారు. లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని, గ్రామాల్లో టామ్‌టామ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. గర్భిణీలు, వృద్ధులు,



దివ్యాంగులు, చిన్నారులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఇప్పటివరకు 17 మంది గర్భిణీలను తరలించగా, మరో 10 మందిని తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని, రహదారులపై వరద



నీరు వచ్చే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# పల్లపోతు శ్రీనివాసుకవితా లక్ష్మి దంపతుల దాతృత్వం



### - శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠకు రూ.50,116 విరాళం

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరంలో ఉన్న శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, జీర్ణోద్ధరణ, శ్రావణ మాసంలో జరగనున్న పునఃప్రతిష్ఠ మహోత్సవాల కోసం పల్లపోతు శ్రీనివాసు (వాసు)కవితా లక్ష్మి దంపతులు రూ.50,116 విరాళంగా అందజేశారు. కవితా లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఈ విరాళాన్ని ఆలయ కమిటీకి సమర్పించిన దంపతులు, శ్రావణ మాసంలో జరిగే పునఃప్రతిష్ఠ కార్యక్రమాలకు మరింత ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పల్లపోతు దంపతుల భక్తి, దాతృత్వం ఆదర్శప్రాయమని కొనియాడారు. వారి సహకారం ఆలయ పునర్నిర్మాణం, పునఃప్రతిష్ఠ కార్యక్రమాల విజయవంతానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పల్లపోతు శ్రీనివాసు ప్రస్తుతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా సేవలందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. దైవసేవతో పాటు సమాజసేవను బాధ్యతగా భావిస్తున్న దంపతులకు ఆలయ కమిటీ అభినందనలు తెలియజేసి, శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో సత్యభామ, పల్లపోతు ప్రసాద్, లగడపాటి రమేష్, పోరెడ్డి శ్రీనివాస రెడ్డి, నిరంజన్, పబ్బతి శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పర్సనల్ విభాగం ఉన్నతాధికారులకు ఘన వీడ్కోలు



కొత్తగూడెం, ఆగస్టు 1:

సింగరేణి పర్సనల్ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించిన జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం కవితా నాయుడు, డీజీఎం (పర్సనల్) కేసా నారాయణరావు శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి ఘన సన్మానం చేశారు. వక్తలు మాట్లాడుతూ కవితా నాయుడు 36 ఏళ్లు, కేసా నారాయణరావు 37 ఏళ్లు అంకితభావంతో సేవలందించి సంస్థకు విశేష కృషి చేశారని కొనియాడారు. పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి వారి శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏ.జే.ఎం. మురళీధర రావు ఆధ్వర్యంలో వెల్ఫేర్, ఏపాటి సెల్, ఆర్సి, ఐఆర్&పీఎం, ఈఈ సెల్, ఎస్ఏపి హెచ్ఆర్/ఈఆర్పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్ విభాగాల ఏజీఎంలు, డీజీఎంలు, పర్సనల్ మేనేజర్లు, డిప్యూటీ పీఎంలు, సీనియర్ పీఓలు, అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో, జ్ఞాపికలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(పర్సనల్)లు జి. రాజేంద్ర ప్రసాద్, కె. అజయ్ కుమార్, పి. అరవింద రావు, డీజీఎంలు బి. శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పి. వేణుగోపాల రావు, వై.వి.ఎల్. వరప్రసాద్, వై. ప్రభాకర రావు, బి. రాజగోపాల్, డిప్యూటీ పీఎంలు, పర్సనల్ మేనేజర్లు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి

### గొప్ప ప్రజా నాయకుడిని కోల్పోయాం

### పెద్ది మరణం ఉద్యమానికి తీరని లోటు

### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కన్నీళ్ల పర్వతం

హైదరాబాద్, జులై 31 (తెలంగాణ వాణి ప్రతినిది)

ఉమ్మడి వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్ రెడ్డి మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ పెద్ది సుద ర్శన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి వినోద్ కుమార్ కన్నీళ్ల పర్యంతమయ్యారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని వినోద్ కుమార్ నెమరు వేసుకుం టూ ఈ బాధ నుంచి కోలు కోలేని స్థితికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బోయినప ల్లి వినోద్ కుమార్ మాట్లాడు తూ ఒక ప్రజా నాయకుడిని, తెలంగాణ ఉద్యమకారు డిని కోల్పోయామని బాధను వ్యక్తం చేశారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నేతృ త్వంలో 2001 లో టిఆర్ఎ స్ పార్టీలో చేరారని వినోద్ కుమార్ తెలిపారు. 2001లో జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు , సీనియర్ న్యాయవాది సహోదరు రెడ్డిలో టిఆర్ఎస్ పార్టీ నుంచి నల్లబెల్లి జడ్పి టిసి మెంబర్గా పోటీ చేయ మని కోరగా ఏ మాత్రం ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ లో చేరి రైతు నాగలి గుర్తుపై అప్పటి టిడిపి నాయకుడు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పై సుదర్శన్ రెడ్డి గెలుపొందారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. 2004 పార్లమెంట్ ఎన్నికల



సందర్భంగా జిల్లాలోఉమ్మడి వరంగల్ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి చేశారని, 2006 లో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికయ్యారని ఆయన చురుకైన పాత్రను గుర్తించి కేసీఆర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారని వినోద్ కుమార్ తెలిపారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలను నిర్వహించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డికి దక్కుతుం దని అన్నారు. 2009లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించా రని ఆయన తెలిపారు. 2018 లో నర్సంపేట ఎమ్మె ల్యేగా పొందిన ప్రతి సుదర్శ న్ రెడ్డి నియోజకవర్గ అభి వృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని దేవాదుల నీళ్లను పాకాల రామప్ప చెరువులను నింపడం ద్వారా వేలాది ఎకరాల భూములను సాగులోకి తీసుకువచ్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించారని వినోద్ కుమార్ వివరించారు. సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీలను జిల్లాకు ఒకటి ప్రకటించిన నేపథ్యంలో ఆ కాలేజీలో నర్సంపేటలో ఏర్పాటు చేసే విధంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి చేశారని ప్రతిరోజు కనీసం 200 కిలోమీటర్లు ప్రయాణించే శక్తి ఉన్న గొప్ప నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా చాలా బాధాకరం అని వినోద్ కుమార్ అన్నారు.

# మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల జాతర



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని బూడిదగడ్డ సమీపంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆషాఢమాస బోనాల జాతర వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్న ఆయన, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు బోయిన విజయ్, మునిగడప పద్మ, గడ్డం శాంతిప్రియ, మంద నాగలక్ష్మి, బండి నర్సింహా, సిపిఐ నాయకులు యూసబ్, సత్యనారాయణ చారి, గడ్డం సతీష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం హక్కుల కోసం పనిచేస్తా: ఖాజా భక్ష్



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ముస్లిం హక్కుల పోరాట సమితి కొత్తగూడెం కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఎండీ ఖాజా భక్ష్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అహ్మద్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా భక్ష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో కొత్తగూడెం కార్పొరేషన్ బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముస్లిం హక్కుల కోసం పనిచేస్తానని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ ఫయాజుద్దీన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రియాజ్, జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖలీల్, జిల్లా బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కైరుల్లా ఖాన్, అంజద్ ఖాన్, షేక్ పాషా, షేక్ అబ్దుల్లా, దస్తగిరి ఖాన్, అర్మాన్ బక్స్, షేక్ ఆసిఫ్, మస్తాన్ పాల్గొన్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి : ఎండీ రజాక్



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు మధ్యాహ్నం 3 గంటలకు సింగరేణి వ్యా ప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు భారీ ధర్నా నిర్వహిం చనున్నట్లు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు. ధర్నాలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను ఇతర సంస్థలకు కాకుండా సింగరేణికే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

RNI NO: APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం । 1 । ఆగస్టు । 2026

## పదవీ విరమణ పొందిన మున్నికి ఘన సన్మానం



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ కార్యాలయంలో జనరల్ అసిస్టెంట్‌గా సేవలందించిన మున్ని పదవీ విరమణ సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సివిల్ డిపార్ట్మెంట్ ఏజీఎం రామకృష్ణ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ శాలువా కప్పి సత్కరించారు. మున్ని సింగరేణిలో అందించిన సేవలను కొనియాడుతూ, ఆమె ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజారాం, రవికుమార్, సుమంత్, సూపర్ వైజర్లు, ఐఎన్టియుసి నాయకులు సకినాల సమ్మయ్య, ఎం. కొమురయ్య, భాను కమల్, లెనిన్ బాబు, దశరథ్, రంగినేని వెంకటేశ్వర్లు, చోటు, దిలీప్, రాజేందర్, మనోజ్, క్రాంతి, సివిల్ ఆఫీస్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, పాల్గొన్నారు.

## ప్రతీరోజు కనీసం 28 రేకుల బొగ్గు రవాణా చేయాలి

**థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి**

**వర్షాకాలం వరదల సమయంలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేయాలి**

**అన్ని ఏరియాల సమీక్షలో సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాలు**




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు రోజుకు 28 నుంచి 32 రేకుల ద్వారా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నాణ్యత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల ఉత్పత్తిపై కొంత ప్రభావం పడినా, ముందస్తు జాగ్రత్తలతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని సూచించారు. అదే సమయంలో వర్షాకాలంలో భూగర్భ గనుల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75-80 శాతం బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, ఇతర విభాగాల అధికారులు వెంటనే సహాయక చర్యల్లో పాల్గొనేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని, 500 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని చేరుకునేందుకు కొత్త గనులకు అవసరమైన వివిధ అనుమతుల సాధన ప్రక్రియను ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), డైరెక్టర్ గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), డైరెక్టర్ (ఈఅండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో ఫార్మసీ సిబ్బందిపై దాడి



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

సింగరేణి మెయిన్ హాస్పిటల్ సెంట్రల్ ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై జరిగిన దాడిని ఆసుపత్రి ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. ఘటనకు బాధ్యులైన ఎండి. వసీంఖాన్, జేఎన్‌ఈటి ( ఎంఎస్/ ఎస్ ఎఫ్), పద్మావతి ఖనిపై కఠిన క్రమ శిక్షణా, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. దాడిలో ఫార్మసీ కౌంటర్ గ్లాస్ ధ్వంసమవడంతో పాటు ఒక వ్యక్తికి గాయాలయ్యాయని తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రిలో భద్రతను మరింత బలోపేతం చేయాలని సిబ్బంది యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫిజియో థెరపిస్టులు, వార్డు అసిస్టెంట్లు, హాస్పిటల్ ఇతర ఉద్యోగస్తులు తదితరులతో పాటు డా. ఆనం సుధాకర్, డా. సతీష్, డా విజయ్ కుమార్, యం. నిర్మల,పి. మాధవ నాయక్, కేవీ ప్రకాష్, అజ్మీర వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, ఉమాదేవి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే కూనంనేని





లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమ చంద్రపురంఅనిశెట్టిపల్లి గ్రామాల మధ్య ముర్రేడు వాగుపై రూ.7 కోట్లతో, మున్యా తండాపెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ.1.80 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ వంతెనలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఎదుర్కొనే రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. పనులను నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హతిరామ్, వీరబాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి : ఎమ్మెల్యే కూనంనేని




పాల్వంచ (తెలంగాణ వాణి)

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పిలుపునిచ్చారు. పాల్వంచలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని, రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర, కార్మిక హక్కుల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్‌లో యువత సాధించిన విజయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్.గణేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి. సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఎస్.కె ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా రైతులకు సీతారామ జలాలు అందించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




పాల్వంచ (తెలంగాణ వాణి)

సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతులకు సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పాల్వంచలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ పోడు పట్టాలు, పేదలకు ఇళ్లు, నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 6 నుంచి 12 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి, అవసరమైతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్. గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి వి.బి/గ్రామ్‌జి ఉద్యోగుల నిరసన



**- పే స్కేల్, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీకి డిమాండ్**

టేకులపల్లి (తెలంగాణ వాణి)

రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వి.బి/గ్రామ్‌జి ఉద్యోగులు శుక్రవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని, పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించకపోతే రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎం. తిరుపతి, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళి



టేకులపల్లి (తెలంగాణ వాణి)

తెలంగాణ ఉద్యమ సహచరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల టేకులపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ టేకులపల్లి మండల మాజీ అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు తేజావత్ వస్త్రం నాయక్, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, ఉపసర్పంచ్ అనంతుల వసంతలక్ష్మి,మహిళా అధ్యక్షురాలు ఆమెడ రేణుక, అప్పారావు, మాజీ ఎంపీటీసీ కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్ కుమార్, మాలపూల రవి, నాగేశ్వరరావు, మురికి మహేష్ బాబు, అమర్ సింగ్, తేజావత్ తేజా తదితరులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

## గ్రామీణాభివృద్ధే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే ధ్యేయం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వరావుపేట (తెలంగాణ వాణి)

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించిన ఆయన జగ్గారం, కొడిశలగూడెం, నాగుపల్లి, శ్రీరాంపురం, మొండివర్రె, పాత చీపురుగూడెం, గుత్తావారిగూడెం గ్రామాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనం, వీవో భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను తనిఖీ చేసి నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి సారధికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును అందజేశారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిశే టి సత్యప్రసాద్ జిల్లా నాయకు లు వాసం శ్రీను మాజీ సర్పంచ్ మడకం రాజేష్ సర్పంచులు జగ్గారం సర్పంచ్ వంక జానికి రాముడు అకంపాలెం సర్పంచ్ గురిమూర్తి శ్రీరాంపురం సర్పంచ్ కె రాజశేఖర్ నాగుపల్లిఉప స ర్పంచ్ కుంపటి వేణు మారేప గూడెం సర్పంచ్ పూనెం వెంకటే శ్వర రావుయూత్ కాంగ్రెస్ అ ధ్యక్షులు కాక రమేష్ పీఆర్ డీ ఈ శ్రీధర్ పిఆర్ ఏఈ ఝుంకీ లాల్ మరియు ప్రజాప్రతినిధు లుకార్యకర్తలు ప్రజలు తదితరు లు పాల్గొన్నారు



## శ్రావణ మాసం వేడుకలకు ముస్తాబవుతున్న ముత్యాలమ్మ ఆలయ పరిసరాలు



టేకులపల్లి, జూలై 31 (తెలంగాణ వాణి)

రానున్న శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండలంలోని బోడ బజార్ శ్రీ ముత్యాలమ్మ ఆలయం,పోస్ట్ ఆఫీస్ సెంటర్,బోడు రోడ్డు పరిసరాల్లో సర్పంచ్ బోడ బాలు ఆధ్వర్యంలో మొరం తోలకం పనులు చేపట్టారు. శ్రావణ మాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడిపూడి సత్య నారాయణ,ఇస్లావత్ మంగ్యా నాయక్,అయితా శ్రీరాములు, నోముల భాస్కర్,తోటకూరి రామారావు తదితరులు పాల్గొని శ్రమదానం చేసి పనులను విజయవంతంగా నిర్వహించారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభకు ఎమ్మెల్యే కనకయ్యకు ఆహ్వానం

టేకులపల్లి (తెలంగాణ వాణి)



ఆగస్టు 9న కొత్తగూడెంలో జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా గిరిజనుల భూ హక్కులు, తండాల అభివృద్ధి, పోడు భూములకు పట్టాలు, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, లంబాడీ గోర్బోలి భాషకు రాజ్యాంగ గుర్తింపు తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

## ఆగస్టు 3లోగా ఓటరు గణన ఫారాలు సమర్పించాలి : కలెక్టర్ దివాకర్

ఖమ్మం (తెలంగాణ వాణి)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఓటరు ఆగస్టు 3లోగా గణన ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణన ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 31,967 మంది మృతులు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించామని తెలిపారు. ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. బూత్ స్థాయి ఏజెంట్లు, బీఎల్‌వోలకు సహకరించి ప్రతి ఓటరు గణన ఫారం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం । 1 । ఆగస్టు । 2026

# ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటు మూకమామిడి గ్రామస్తుల ఆందోళన

### ఫారెస్ట్ ట్రెంచ్ ఏర్పాటును అడ్డుకున్న ప్రజా, గిరిజన సంఘాలు



**అశ్వారావుపేట (తెలంగాణ వాణి)**

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని సాయిరాంపురం శివారు వద్ద ఇళ్ల స్థలాల కోసం సిద్ధం చేసిన భూమిలో అటవీ శాఖ అధికారులు ట్రెంచ్ తవ్వడాన్ని గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో స్థలాల కోసం సిద్ధం చేసిన భూమిలో అటవీ శాఖ ట్రెంచ్ తవ్వడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ప్రజా సంఘాలు, గిరిజన నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులకు మద్దతు తెలిపారు. పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అప్పటి వరకు ట్రెంచ్ పనులను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం

### రేపటి నుండి తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### సామాన్య వర్కింగ్ జర్నలిస్టుల గౌరవం రక్షణే ధ్యేయంగా నూతన అడుగులు




**అశ్వారావుపేట జూలై 31 (తెలంగాణ వాణి)**

అశ్వారావుపేట మండలంలో వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన గౌరవాన్ని నిలబెట్టేందుకు ప్రత్యామ్నా య వేదికగా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూని యన్ (టిజేఎంయు) సిద్ధమైంది. దశాబ్దాలుగా జర్నలిజంలో పని చేస్తున్నప్పటికీ కనీస గుర్తింపు, గౌరవం దక్కని స్థితిలో ఉన్న సామాన్య జర్నలిస్టులకు అండగానిలిచేందుకుఈనూతనఅధ్యా యానికి శ్రీకారం చుట్టినట్లు స్థానిక జర్నలిస్ట్ నాయకులు వెల్లడించారు.

**స్వార్థ ప్రయోజనాలకే పెద్ద సంఘాలు పరిమితం**

గత కొంతకాలంగా జర్నలిస్టు సంఘాలు సామాన్య వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించాయని, సంఘాల పేర్లను వాడుకుంటూ కొందరు తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక, రాజకీయ లబ్ధి కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. కింద స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సామాన్య జర్నలిజం మూలాలను మరిచి నిర్బంధాలకు గురిచేస్తున్న తీరుపై మండిపడ్డారు.

**టీజేఎంయూ బాటలో ముందుకు**

ఈ రకమైన దోపిడీ సంస్కృతికి, నిర్బంధాలకు స్వస్తి పలికేందుకు ఖమ్మం వేదికగా పనిచేస్తున్న టీజేఎంయు వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఇనుపనూరి ప్రభాకర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు అశ్వారావుపేట మండలంలోనూ యూనియన్‌ను బలోపేతం చేయాలని నిర్ణయించారు.

**రేపు భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

ఈ క్రమంలోనే రేపు అశ్వారావుపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డులోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద జిల్లా ప్రతినిధుల సమక్షంలో సభ్యత్వ నమోదు ప్రారంభం కానుంది. మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ టీజేఎంయూలో సభ్యత్వం పొందాలని క్షేత్రస్థాయిలోవచ్చేఎలాంటిసమస్య లనైనా ఎదుర్కొ నేందుకు, వార్తల రాకపై వచ్చే నిర్బంధాలను తిప్పికొట్టేందుకుఈసంఘంనిరంతరంపోరాడుతుందని స్పష్టం చేశారు.

**త్వరలోనే నియోజకవర్గ స్థాయి మహాసభలు**

సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తయిన వెంటనే అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి మహాసభను ఘనంగా నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోను న్నట్లు వెల్లడించారు. మండలంలోని జర్నలిస్టు సోదరులందరూ సీరియస్‌గా ఆలోచించి, తమ గౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ప్రత్యామ్నాయ పోరాటంలో భాగస్వాములు కావాలని, రేపటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

# జంపన్నవాగులో గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మర గాలింపు





**ఏటూరునాగారం (తెలంగాణ వాణి)**

ములుగు జిల్లాలోని జంపన్నవాగులో గల్లంతైన పీట్ల తిమ్మయ్య (45) కోసం పోలీసు, ఎస్‌డీఆర్ఎఫ్, జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ సంఘటన స్థలాన్ని సందర్శించి గాలింపు చర్యలను పరిశీలించారు. వాగు పరిసరాల్లో సుమారు 9 కిలోమీటర్ల మేర విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, నదుల్లోకి వెళ్లడం, మద్యం సేవించి ఈత కొట్టడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని జిల్లా పోలీసులు ప్రజలకు హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ అశ్వారావు పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు నండ్రు రమేష్ బాబు పిలుపు



**అశ్వారావుపేట జూలై 31 (తెలంగాణ వాణి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎం తో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఓటర్ల సవరణపరిశీలన ఎస్ ఐఆర్ ప్రక్రియను పట్టణ పరిధిలోని ప్రజలందరూ సద్వినియో గం చేసుకోవాలని అశ్వారావుపేటమున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునండ్రు రమేష్ బాబు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పౌరులకు ప్రసాదిం చిన అత్యంత శక్తివంతమైన ఆ యుధం ఓటు హక్కుఅని అర్హు లైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబి తాలో తమ పేరు నమోదై ఉం దో లేదో సరిచూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పేర్ల న మోదు సరిచూసుకోవడం, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు తమ పేరును నమోదు చేసుకోవడానికి,పాత ఓటర్లు తమ సమాచా రాన్ని సమగ్రంగా పరిశీలించుకోవడానికి ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంతోఉపయోగకరంగా ఉం టుందన్నారు. బీఎల్వో అధికా రులు ఇంటింటికీ వచ్చే సమయంలో ఓటర్లు తమ వివరాలు సక్రమంగా అందించి, అధికారు లకు పూర్తి సహకారం అందిం చాలని సూచించారు. చిరునా మా మార్పులు, పేర్ల తప్పులు, ఫోటో మార్పులు లేదా బదిలీ లు ఉన్నవారు సరైన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చితమఓటు హక్కు ను భద్రపరుచుకోవాలని, ఓటు మన హక్కు మన భవిష్యత్తు ను నిర్ణయించే సాధనమని అ ర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటరు జాబితా నుంచి విస్మరణకు గు రికాకూడదని, అశ్వారావుపేట పట్టణ పౌరులందరూ బాధ్యత గా ఈ ప్రక్రియను ఉపయోగిం చుకొనితమ ఓటును పదిలపరుచుకోవాలని నండ్రు రమేష్ బాబు మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు. మరిన్ని వివరాల కు సమీపంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లను గానీ, లేదా స్థానిక మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలను గానీ సంప్రదించి సమ గ్ర ఓటర్ జాబితాలో పేర్లను సరి చూసుకోవాలనిఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్త లు మరియు స్థానిక ప్రముఖు లు పాల్గొన్నారు.

# రేగా కాంతారావుపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతు న్నారు

### బీఆర్ఎస్ నాయకుడు నారం రాజశేఖర్




**అశ్వారావుపేట జూలై 31 (తెలంగాణ వాణి)**

పినపాక మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వవిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు రేగా కాంతారావుపై జరు గుతున్న వ్యక్తిగత ఆరోపణలు, రాజకీయ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నారం రాజశే ఖర్ తీవ్రంగాఖండించారు జిల్లా లో రేగా కాంతారావుకి రోజు రోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేకే అధికార పార్టీ నాయకులుఇలాంటిచిల్లర రాజ కీయాలకు తెరలేపుతున్నారని ఆయనమండిపడ్డారు. శుక్రవారంఆయనవిలేకరులతో మాట్లా డుతూ పలు కీలక అంశాలను వెల్లడించారుఒక గిరిజన బిడ్డ గాఉపాధ్యాయుడి స్థాయి నుంచి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే గా, ప్రభుత్వ విప్‌గా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగాఎదిగిన రేగా కాం తారావు రాజకీయ ప్రస్థానాన్ని చూసి జీర్ణించుకోలేక కొందరు అధికార పార్టీ నాయకులు వ్యక్తి త్వహననానికిపాల్పడుతు న్నా రని విమర్శించారు. కేవలం ఒక ఫిర్యాదు నమోదైనంతమాత్రాన ఎవరూ దోషులు కాదని, చట్టం మరియు న్యాయవ్యవస్థపై త మకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారుఈఅసత్య ఆరోపణలనుతప్పుడు ప్రచారాలను చట్టపరంగానే తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల మధ్య రేగా అన్న గత అసెం బ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా కుం గిపోకుండానిత్యం ప్రజల మధ్యే ఉంటూ గిరిజనులు,రైతులు ని రుద్యోగులు,మహిళల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ పో రాడుతున్న ఏకైక నాయకుడు రేగా అని కొనియాడారు. రేగా కాంతారావు ప్రతి ఆడబిడ్డను తనసొంత సోదరిగా భావిస్తా రని,మహిళల గౌరవాన్ని కాపాడటంఆయన నైజమని పేర్కొ న్నారు. విచారణ పూర్తి కాక ముందే మహిళ పేరును అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు నమ్మరని హితవుపలికారురేగా కాంతారా వును ఎంత అణగదొక్కాలని చూస్తే, ప్రజల ఆశీర్వాదంతో అంతకంటే బలంగా ముందుకు వస్తారన్నారు. ప్రజల గుండెల్లో స్థానంసంపాదించుకున్న నాయ కుడిని తప్పుడు ప్రచారాలతో దెబ్బతీయడం ఎవరి వల్లా కాదనిఅధికారంఎవరికీ శాశ్వతం కా దని ప్రజా కోర్టులో త్వరలోనే ని జాలు గెలుస్తాయనినారం రాజ శేఖర్ఆశాభావంవ్యక్తంచేశారు. ఈ అసత్య ప్రచారాల వెనుక ఉన్న కుట్రదారులు ఎవరనేది త్వరలోనే ప్రజల ముందుకు వస్తుందని, ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ఉద్యమకారులకు తీరని లోటు

### - ఉద్యమకారుల ఫోరమ్ ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి

**ములుగు,జూలై31(తెలంగాణ వాణి):**



తెలంగాణ ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎం. ఎల్. ఏ. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటని ఉద్యమ కారుల ఫోరమ్ ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 2001లో కెసిఆర్ పిలుపు మేరకు ఉద్యమంలో చేరి రాష్ట్రము వచ్చేవరకు నిరంతరం పోరాడిన ధీరుడు అని కొనియాడారు జడ్పీటీసీగా మొదలు పెట్టి ఎమ్మెలే గా కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించి అనతి కాలం లోనే మంచి పేరు సంపాదించడమే కాకుండా, అందరితో కలిసి మెలిసి ఉండడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ఉద్యమకారుల పరిస్థితి చూసి చలించిన ఆయన సభలో మొదటిసారి వారిని ఆదుకోవాలని వారి సంక్షేమం గురించి పట్టించుకోవాలని ప్రభుత్వంను కోరి ఉద్యమకారుల హృదయంలో నిలిచిపోయారు అండగా నిలిచి అనతి కాలంలోనే దూరమవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు జిల్లా ఉద్యమకారుల తరపున సంతాపాన్ని తెలియచేస్తూ, మనోధైర్యం ప్రసాధించాలని కోరుతున్నామన్నారు..

# గోదావరి వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పి కేకన్ సుధీర్ రామ్‌నాథ్

**ములుగు,జూలై31(తెలంగాణ వాణి):**




ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద నీటి ప్రవాహం వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం మూడో ప్రమాద హెచ్చరికకి చేరుకున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు, బ్యాక్‌వాటర్ ప్రభావిత గ్రామాల ప్రజలు పరిస్థితులను నిరంతరం గమనిస్తూ పోలీసు, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఏటూరునాగారం, వాజేడు, మంగపేట పేరూరు కన్నాయిగూడెం వెంకటాపురం మండలాల్లోని గోదావరి నది పరివాహక ప్రాంతాలు, బ్యాక్‌వాటర్ ప్రభావిత గ్రామాల ప్రజలు ప్రత్యేక అప్రమత్తతతో ఉండాలని ఎస్పి సూచించారు. అవసరమైతే అధికారులు సూచించే సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలివెళ్లాలని తెలిపారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లరాదని, వరద ఉధృతి కొనసాగుతున్న సమయంలో నదిలోకి దిగడం, పడవల ద్వారా ప్రయాణించడం, సాహసాలకు పాల్పడడం ప్రాణాపాయమని హెచ్చరించారు. అలాగే గోదావరి ఒడ్డున నివసించే ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు చిన్నారులను నది వద్దకు వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు. జిల్లా పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్పి తెలిపారు.

# పేరుకే మేజర్ పంచాయతీ.. అభివృద్ధి మాత్రం శూన్యం

### - సీసీ రోడ్డు లేక బురదలోనే జీవనం

### - పంతులు తండా వాసుల ఆవేదన..

### స్పందించని అధికారులు



**జూలూరుపాడు, జులై 31 (తెలంగాణ వాణి):**

మండలంలోని బేతాళపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పంతులు తండా గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు ఎనిమిది కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ ఇప్పటికీ సీసీ రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. వర్షాకాలం వస్తే వీధంతా బురదమయంగా మారి కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని గ్రామస్థులు తెలిపారు. ఒకవైపు మురుగు కాలువ, మరోవైపు దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై గతంలో పలు మార్లు గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రెండు నెలల క్రితం మీడియాలో వార్తలు వచ్చినా పరిస్థితిలో మార్పు లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు గెలిచిన తర్వాత గ్రామాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే స్పందించి పంతులు తండాలో సీసీ రోడ్డు నిర్మించి, మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



# బుట్టాయిగూడెంలో మొక్కల పంపిణీ చేసిన సర్పంచ్



**కన్నాయిగూడెం, జూలై31(తెలంగాణ వాణి):**

మన భూమిని పచ్చదనంతో కళకళలాడించేందుకు మరియు భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించే లక్ష్యంతో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగుడెం గ్రామం సర్పంచ్ జాడి రాంబాబు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు బుట్టాయిగుడెం గ్రామంలో ఉన్న నర్సరీ మెక్కాల ప్రతి ఇంటికి తిరిగి ఇచ్చారు ఇందులో నెరెడు, గులాబీ,టెకోమా,మందరం (పాండ్లు పుల మొక్కలు) పంపిని చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అనగా చెట్లను కాపాడుకుంటే అవే మనల్ని కాపాడుతాయని తెలిపారు గ్రామంలోని ప్రతి ఒక్క పౌరుడు,మహిళలు, యువకులు మరియు ప్రజలందరూ ప్రతి వ్యక్తి రెండు మొక్కలు నటాలని పెరిగి పెద్దాగ అయ్యేవరకు వారే బాధ్యతగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం । 1 । ఆగస్టు । 2026

## రేషన్ కార్డుదారులకు 3నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!

**- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైన్**




**ములుగు, జూలై31(తెలంగాణ వాణి):** రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో రాబోయే వర్షాల వల్ల దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆగస్టు సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2026 ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఆగస్టు నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని జులై చివరి వారంలోనే వర్షాల వల్ల రాబోయే రోజుల్లో వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది.దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.ములుగు జిల్లాలో దాదాపు 1లక్ష 3వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,514 బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని,తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు.ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామనిజిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలియపరిచినారు.

## నషా ముక్త్ యువవికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీలు ముగింపు







**భద్రాచలం (తెలంగాణ వాణి)** మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అంశంపై జిల్లా స్థాయి ఎనిమిది విభాగాల పోటీలు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పెయింటింగ్, కవిత్వం, స్లోగన్ రచన, ఉపన్యాసం, గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్, స్కిట్, షార్ట్ ఫిలిం/రీల్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు పెయింటింగ్– పి. అనూష, షార్ట్ ఫిలిం/రీల్స్ – బి. రమ్య, కవిత రచన– జి. అక్షయ, స్లోగన్ రైటింగ్– ఇ. కళ్యాణి, ఉపన్యాస పోటీలు– బి. పద్మావతి, నాటకం – కె. స్రవంతి అండ్ టీం, గ్రూప్ డాన్స్– సిహెచ్. నీలిమ అండ్ టీం , గ్రూప్ సాంగ్– పి. ధన్మిక అండ్ టీం. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మినిస్ట్రేట్ బి. శివ నాయక్, ప్రొఫెసర్ జాన్ మిల్టన్ ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ భద్రాచలం, డాక్టర్ వేముల కామేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్ డిస్ట్రిక్ట్ కన్వీనర్, మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం.వెంకట్ రాంబాబు, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.